


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం 04 జూలై 2025

పేజీలు 8


# డెంగ్యూ ఫీవర్..డేంజర్ బెల్స్



సొంత ఖర్చులతో మట్టిని తలించుకుంటున్న స్థానికులు

గృహాల సముదాయాలలో నిల్వ ఉన్న మురుగునీరు

- డోన్‌లో ఐదు డెంగ్యూ కేసులు నమోదు..
- ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారులకు డెంగ్యూ..
- పారిశుద్ధ్య లోపమే ప్రధాన కారణం
- అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** సీజనల్ వ్యాధులు విస్తరించే వేళ డోన్‌లో డెంగ్యూ ఫీవర్ డేంజర్ బెల్స్ మోగించింది. డోన్ పట్టణం 1వ సచివాలయ పరిధి లోని శ్రీనివాసనగర్‌లో గురువారం ఐదు డెంగ్యూ కేసులు నమోదు కాగా ఒకే ఇంట్లోనే ముగ్గురు చిన్నారులు డెంగ్యూ బారిన పడడం కలకలం సృష్టించింది. డోన్ యూనిట్ మలేరియా అధికారి రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు కాలనీకి చెందిన మధుశేఖర్‌రెడ్డి, వర్శిత, సంవిక, సంవిషలతో పాటు మరో వ్యక్తికి డెంగ్యూ నిర్ధారణ అయింది. వారందరూ జ్వరం తదితర లక్షణాలతో డోన్ ఏరియా ఆసుపత్రిని సంప్రదించడంతో పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ అని తేలింది. వెంటనే అధికారులు వారికి మందులు అందజేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. వారి నివాసాల వద్ద బ్లీచింగ్‌పౌడర్ చల్లేసి చేతులు దులుపుకున్న అధికారులు కాలనీలో అధ్వానంగా ఉన్న పారిశుద్ధ్యంపై మాత్రం చర్యలు తీసుకోలేదు. ముగ్గురు చిన్నారుల నివాసం దగ్గరైతే వారే సొంత ఖర్చులతో మురుగు నీరు నిల్వ ఉన్న తమ పరిసరాల్లో మట్టిని తోలించి పనులు చేపట్టారు.

మిగతా 2లో

- అన్నదాతను నిలువుదోపిడీ
- కోసిగి మండలంలో భారీ వర్షం
- ఫర్టిలైజర్ షాపు యజమానులకు కాసుల వర్షం
- ఒకపక్క కొరత-మరోపక్క విక్రయాలు..
- ఇష్టారాజ్యంగా యూరియా ఎరువు అమ్మకం
- ప్రభుత్వ విధానాలకు తూట్లు- యజమానాలకు నోట్లు
- నిద్రావస్థలో అధికార యంత్రాంగం

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో వానదేవుడు కరిణిస్తే రైతులకు వరం అవ్వాల్సిందిపోయి ఫర్టిలైజర్‌షాపులయజమానులకు కాసుల వర్షంగా మారిపోయింది. యూరియా కొనాలంటే ఒక సంచి 400/- రూపాయలు ఉంటేనే ఒక సంచి దొరికే పరిస్థితి కోసిగి ఫెర్టిలైజర్ షాపుల్లో కనిపించింది. బుధవారం కోసిగిలో వర్షం కురవడంతో అన్నదాతలు భారీఎత్తున ఫర్టిలైజర్‌షాపులను ఎరువులకొరకు వెళ్ళడం జరిగింది. పత్తి, మిరప, వేరుశనగ, ఆముదం వంటి పంటలు వర్షానికి వేసుకోవడంతో వర్షం బాగా కురిశాయన్న సంతోషంతో ఎరువుల దుకాణాలకు ఎరువులకోసం వెళితే వారికి సరైన మందులు దొరకకపోవడంతో దుకాణాలచుట్టూ రైతులు తిరుగుతూ కొన్ని దుకాణాల దగ్గర అన్నదాతలు పడిగాపులు కాచారు. ముఖ్యంగా పత్తి, ఆముదం వంటి పంటలు మండలంలో ఎక్కువ

మిగతా 2లో

# యూరియా@ రూ.400






పొలంలో ఎరువులు చల్లుతున్న రైతు( ఫైల్‌ఫోటో)

# 20 గేట్ల నుండి నదికి నీరు విడుదల

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** కర్ణాటక విజయనగర (హొస్పేట్) జిల్లా కేంద్రంలో ఉన్న తుంగభద్ర జలాశయం నుండి గురవారం 20 క్రస్ గేట్లును ఎత్తి 59.300 క్యూసేక్స్‌ల నీటిని నదికి విడుదల చేశారు. డ్యాంకు కొనసాగుతున్న వరద కారణంగా గేట్లు శాతం పెంచి నీటిని బోర్డు అధికారులు నదికి పారించారు.డ్యాంకు ఉన్న 33 క్రస్ గేట్లలో 19వ గేటు పనిచేయకపోవడంతో 32 గేట్లులో 20 గేట్లు ద్వారా నీటిని విడుదల చేశారు.

మిగతా 2లో



తుంగబద్ర డ్యాం గేట్లు ద్వార నదికి పారుతున్న నీటి దృశ్యం

## అన్న క్యాంటీన్‌లలో భోజనం

# నాణ్యతగా ఉండాలి

### కర్నూలు ఇంఛార్జి కలెక్టర్ డా.బి .నవ్య

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** అన్న క్యాంటీన్‌లలో భోజనం నాణ్యతగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ డా.బి .నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్లో ఉన్న అన్న క్యాంటీన్ ను ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ లో, పరిసరాలలో పారిశుద్ధ్యం ఉండేలా చూసుకోవాలన్నారు. సరైన సమయానికి అన్న క్యాంటీన్లు తెరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు.అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ భోజనం నాణ్యత ఏ విధంగా ఉంది, ఏమైనా లోపాలు ఉన్నాయా అని ఆరా తీశారు.. భోజనం బాగుందని వారు సమాధానం ఇచ్చారు.అయినప్పటికీ నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ఫిర్యాదులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సంబంధిత సిబ్బంది ని ఆదేశించారు.



అన్న క్యాంటీన్లో భోజనాలను పరిశీలిస్తున్న ఇంఛార్జీ కలెక్టర్ బి.నవ్య

# ఇష్టానుసారంగా కౌన్సిలింగ్ ప్రక్రియ

- లబోదిబోమంటున్న థర్డ్‌గ్రేడ్ ఉద్యోగులు
- ప్లేస్మెంట్లు పైసల కోసం అమ్మినట్లు పుకారు
- కౌన్సిలింగ్‌లో నిజాయితీ లేదు..
- ప్లేస్మెంట్లను బ్లాక్ చేశారని ఆరోపణలు
- డిస్‌ప్లేలో చూపించకపోవడమే పలు అనుమానాలకు దారి
- అవకతకవలు దేనికోసం జరిగాయి

2లో




కౌన్సిలింగ్ ప్రక్రియలో అన్యాయమైన థర్డ్ గ్రేడ్ ఉద్యోగులు

## పర్యావరణ పరిరక్షణ కోసం

# ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- మాజీ రాజ్యసభా సభ్యులు టీజీ.వెంకటేష్



2లో

మొక్కను నాటుతున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

# యూరియా@రూ.400

(మొదటి పేజి తరువాయి)

సాగుచేసుకోవడం జరిగింది. ఆ పంటలకు యూరియా తప్పనిసరిగా వేయాల్సి వస్తుందని రైతులు దుకాణాల చుట్టూ తిరిగితే కృత్రిమ కొరతను సృష్టించి అన్నదాతలను అయోమయంలోనెట్టి 270/-రూపాయలు లేక 300/-రూపయాలు అమ్మాల్సిన యూరియా మందును 330/-, 350/-, 370/-, 400/-రూపాయల వరకు అమ్ముకొని అన్నదాతలను నిలువుగా దోచేయడం జరిగింది. కేవలం గురువారం రోజుమాత్రమే 50టన్నులకుపైగా యూరియా ఎరువులను దాదాపుగా 2వేలకుపైగా యూరియా అమ్మకాలు జరిగినట్లు రైతులు చర్చించుకుంటున్నారు. ఎవరికి ఎక్కువడబ్బులిస్తే ఆ రైతుకు తమ సీక్రెట్‌గా ఉన్న గోడౌన్‌ల్లో నిల్వఉన్న యూరియాను రైతులకు తరలిస్తున్నారు. ఇలా ఎరువుల దుకాణదారులు ఇష్టానుసారంగా అమ్ముతూ రైతుల కడుపులు కొడుతున్నారు. ఒకపక్క ప్రభుత్వం యూరియాను నిషేదించాలని అమ్మకాలు జరుపకూడదని నిబంధనలు ఉన్నా.. ఆ నిబంధనలకు తూట్లుపొడిచి యజమానులకు నోట్ల కట్లగామారిపోతుంది. ఇంత జరుగుతున్నా.. నిఘా వ్యవస్థమాత్రం నిద్రమత్తులో తేలుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాగే కొంతమంది ఫర్టిలైజర్ షాపు యజమానులు చీటిరూపంలో కొన్ని ఎరువులకు ధరలువేసి యూరియాకు మాత్రం ధరలు వేయకుండా చీటీలు రాసిపంపడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా కొరతను తగ్గించి సరైన తగిన ధరలుతో అమ్మకాలు జరుపాలని రైతులు కోరుతున్నారు.



యూరియా ఎరువు తరలిస్తున్న దృశ్యం




యూరియా ధరను వేయకుండా బిల్లువేసిన చీటి

# ఇష్టానుసారంగా కౌన్సిలింగ్ ప్రక్రియ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలోని థర్డ్‌గ్రేడ్ ఉద్యోగులకు సోమ,మంగళవారాల్లో జరిగిన కౌన్సిలింగ్ ప్రక్రియ నీతి, నిజాయితీ నిబద్ధతతో నిర్వహించలేదని గురువారం కొందరు థర్డ్ గ్రేడ్ ఉద్యోగులు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయాన్ని ఆశ్రయించారు. న్యాయం కోసం వచ్చిన థర్డ్‌గ్రేడ్ ఉద్యోగుల సమస్యలను అర్జీ రాసుకుని తమకు అందించాలని జిల్లా వైద్యాధికారికి సూచించినట్లు తెలిపారు. కౌన్సిలింగ్ ప్రక్రియలో సోమవారం జిల్లా పరిషత్ సిఈఓ ఉన్న కొద్దిసేపు మాత్రమే కౌన్సిలింగ్ ప్రక్రియ నిష్పక్షపాతంగా నిర్వహించారని తెలిపారు. కౌన్సిలింగ్ ప్రక్రియలో ఖాళీగా ఉన్న స్థానాలను డిస్‌ప్లేలో పొందుపరచలేదని ఆవేదన చెందారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలోని సిబ్బంది థర్డ్ గ్రేడ్ ఉద్యోగులు తీసుకోవాల్సిన ప్లేస్మెంట్‌లపై తుదినిర్ణయం జిల్లా అధికారి కార్యాలయంలోని సిబ్బందే నిర్వహించి ఫైనల్ చేసి ఉద్యోగులకు కేటాయించినట్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ స్థానం నీకు కావాలా వద్ద లేదంటే నీ వెనకవాళ్లు తీసుకుంటారని తొందరపాటు పెడుతూ ఈ కౌన్సిలింగ్ ప్రక్రియను హుటాహుటిన నిర్వహించడానికి కారణం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మెడికల్ పత్రాలను జమ చేసుకోవడం కోసం కూడా సమయం ఇవ్వలేదని, ఇలా చేయడానికి కారణం ముందుగానే ప్లేస్మెంట్లను బ్లాక్ చే సి ముడుపులు అందించిన వారికి కావాల్సిన స్థానాలు ఇచ్చినట్లు ఆరోపిస్తున్నారు. కొంతమంది ఉద్యోగులకు ఆరోగ్య పరిస్థితి బాగోలేక, మరికొంతమందికి చిన్నపిల్లలకు హెల్త్ బాగోలేక ఇలా ఒక్కొక్కరికి ఓ సమస్య ఉండడంతో వారి ఆవేదనకు అవధుల్లేవు. కొందరు బయటి వ్యక్తులు రెండ్రోజుల ముందుగానే తెలిసిఉంటే జిల్లా కార్యాలయంలోనే వారికి ముడుపులిచ్చి కావాల్సిన స్థానాలకు ప్లేస్మెంట్ ఇప్పించేవారిమని బహిరంగంగా చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇలాంటి సమాచారాల వల్ల కౌన్సిలింగ్ ప్రక్రియలో అవకతవకలు జరిగి ఉండవచ్చని, ముడుపులు అందించిన వారికి సీనియార్టీ లేదు..సీరియల్ నెంబర్ లేదు..మెరిట్ లేదు..డైరెక్టుగా కావాల్సిన ప్లేస్మెంట్లు ఇచ్చినట్లు థర్డ్ గ్రేడ్ ఉద్యోగుల్లో బహిరంగంగా అనుమానాలను వ్యక్త పరుస్తున్నారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియను చూసి ముందే ప్లేస్మెంట్లు ఖరారయ్యాయేమోనని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇటువంటి అన్యాయమైన కౌన్సిలింగ్ ప్రక్రియను మునుపెన్నడూ ఎరుగమని థర్డ్ గ్రేడ్ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ చొరవ చూపి అవకతవకలు జరిగిన ఈ కౌన్సిలింగ్ ప్రక్రియను రద్దు చేసి నిజాయితీ, నిబద్ధతతో కౌన్సిలింగ్ ప్రక్రియను నిర్వహించాలని థర్డ్ గ్రేడ్ ఉద్యోగులు కోరుకుంటున్నారు.

# జులై 5న మొక్కలు నాటే కార్యక్రమం జయప్రదం చేయండి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఈ నెల 5వ తేదీన బనగానపల్లెలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, యువత పర్యావరణ ప్రేమికులు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. బనగానపల్లె నియోజకవర్గం పచ్చదనం పరిశుభ్రతతో కూడిన వాతావరనం కోసం చేపట్టిన బృహత్తర కార్యక్రమమని అన్నారు. గురువారంనాడు బనగానపల్లె మండల కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణలో భాగంగా ఇటువంటి సామాజిక కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. అలాగే అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. సొంత నిధులతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో బనగానపల్లె ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాల ప్రాంగణంలో జరుగుతుందని ఈ సందర్భంగా బనగానపల్లె ఎంపిడిఒ కార్యాలయంలో మొక్కలు నాటేందుకు తీసిన గుంతలను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు.



గుంతలను పరిశీలిస్తున్న మంత్రి బి.సి

# బొమ్మలసత్రం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం – ఫిరోజ్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** గల పాలకుల నిర్లక్ష్యపు పాలన ఫలితంగా బొమ్మలసత్రం మురికి కుంపటిలా మారిందని, మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆధ్వర్యంలో బొమ్మలసత్రం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ అన్నారు. గురువారం 32వ వార్డు బొమ్మలసత్రం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద కొద్దిపాటి వర్షానికే మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తూ ఇళ్ళల్లోకి చేరిపోతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని 32వ వార్డు ఇన్‌చార్జి కొండా శ్రీనివాసులు యాదవ్ టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ దృష్టికి సమస్యను తీసుకెళ్ళడంతో స్పందించిన ఆయన పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ గత పాలకుల 20 ఏళ్ళ నిర్లక్ష్య పాలన వల్ల బొమ్మలసత్రం ప్రాంతం చాలా వెనుకబడి పోయిందన్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురికి కుంపటిలా మారిపోయిందన్నారు. మురికి కాల్వలపై ఉన్న బండలను తొలగించి, కాల్వల్లోని షిల్ట్ తీయించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# డెంగ్యూ ఫీవర్..డేంజర్ బెల్స్

(మొదటి పేజి తరువాయి)

కాలనీలో డ్రైనేజి కాల్వలు లేకపోవడంతో మురుగు నీరంతా నివాసాల మధ్యనున్న ఖాళీ స్థలంలోకి చేరి నిల్వ ఉండటంతో పందుల సంచారం ఎక్కువై పారిశుద్యం అంతా అస్తవ్యస్తంగా తయారైంది. ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి దోమతెరలు వాడాలని, ఏవైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే ఏరియా ఆసుపత్రులను సంప్రదించాలని, నిర్లక్ష్యం వహించొద్దని అధికారులు సూచించారు.

# 20 గేట్ల నుండి నదికి నీరు విడుదల

(మొదటి పేజి తరువాయి)

డ్యాం గరిష్ట కెపాసిటి 105.788 కాగ 19 గేటు గత ఏడాది కొట్టుకుపోవడంతో ఆ గేట్‌ను మరమ్మత్తులు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడంతో డ్యాం గేట్లుకు భద్రత కరవు అయింది. ఈ సారీ డ్యాంలో 80 టీఎంసీల వరకు నీటి సామర్థ్యం నిల్వ ఉంచి వచ్చిన నీటిని యధావిధిగా నది పాలు చేస్తున్నారు. అంటే 25 టీఎంసీల నీటిని నిల్వ ఉంచుకోకుండా నదికి వృధా చేస్తున్నారు. దింతో రైతులు,రైతు సంఘాల నాయకులు ఆందోళన చెందుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. గురువారం నగరంలోని ఎన్‌ఆర్ పేటలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ ర్యాలీని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్‌తో పాటు పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీలో విద్యార్థులు మొక్కలను చేత పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ తన నివాసంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటి వృక్షాలుగా పెంచడం వల్ల అవి మనకు విలువైన ఆక్సిజన్‌ను అందచేస్తాయన్నారు. ప్రకృతిలోని సకల జీవరాసులు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు నాటడం ఎంతో అవసరమని వివరించారు. అలాగే విద్యార్థులు కూడా విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, అంకిత భావాన్ని పెంపొందించుకుని జీవితంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని చెప్పారు. అనంతరం ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ ర్యాలీని టీజీ వెంకటేష్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. తమ పాఠశాల అభివృద్ధికి ఆయన సంపూర్ణ సహకారం అందచేస్తున్నారని, భవిష్యత్తులో ఆయన సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.

# నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను..

**అగ్రహారం నాగిరెడ్డి వైయస్‌ఆర్ పార్టీ జిల్లా మేధావుల పోరం కార్యవర్గ సభ్యులుగా నియామకం**



**ఎమ్మిగనూరు మేజర్‌న్యూస్ ప్రతినిధి :** గోనెగండ్ల మండల పరిధిలోని బి. అగ్రహారం గ్రామానికి చెందిన నాగిరెడ్డి వైయస్‌ఆర్ పార్టీ కర్నూలు జిల్లా మేధావుల పోరం కార్యవర్గ సభ్యులుగా పార్టీ కేంద్ర కార్యాలయం నియమిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ సహకారంతో ఈ నియామకం జరిగిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. సామాజిక సేవా పరంగా అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ ఆవిష్కరించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చే ఉద్దేశంతో ఎల్లప్పుడూ ముందుండే అగ్రహారం నాగిరెడ్డి చేరికతో మేధావుల పోరంలో ఒక కొత్త ఉత్సాహం నెలకొననుంది. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి వ్యాప్తి చేసేనూతనఒరవడిని ఆయన ఏర్పరిచే అవకాశముంధి. అని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇదిలా ఉండగా తనపై నమ్మకం ఉంచి ఈ భాధ్యతను అప్పగించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్‌లకు అగ్రహారం నాగిరెడ్డి ప్రత్యకమైన ధన్యవాదాలు తెలిజేశారు. ఈ బాధ్యతను శ్రద్ధగా, నిబద్ధతతో నిర్వహిస్తాను అని ఆయన అన్నారు.

# పారదర్శకంగా సామాజిక తనిఖీ నిర్వహించండి-ఎంపీడీఓ.రాణెమ్మ



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల ఎంపీడీఓ కార్యాలయం మీటింగ్ హాల్‌నందు గురువారం సామజిక తనిఖీ బృందంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ రాణెమ్మ మాట్లాడుతూమండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పంచాయతీ,ఆర్డబ్లీవ్ఎస్, గృహనిర్మాణం శాఖలలో నిర్వహించిన పనులు మొత్తం1021కాగా అందుకు చెల్లించిన మొత్తం15కోట్లువెచ్చించారు. 2024-25ఆర్థిక సంవత్సరానికి సంబదించిన సామజిక తనిఖీ నిమిత్తం మండలంలో నేటినుండి ఎస్‌ఆర్పి లు గ్రామ పంచాయతీ వారిగా తనిఖీలు నిర్వహించనున్నారు. సామజికతనిఖీ సజావుగాసాగేవిధంగా పారదర్శకంగా నిర్వహించాలని అందుకు ముందుగా గ్రామంలో దండోరా వేయించాలని సామజిక తనిఖీ ప్రజా ప్రతినిధులు ప్రజలు అధికారుల సమక్షంలో నిర్వహించే విధంగా చూడాలని అందుకు టిఏలు ఎఫ్ఏలు బాధ్యత తీసుకోవాలని ఎంపీడీఓ రాణెమ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి అల్లిపిరాన్,ఎస్‌ఆర్పిలు ఉపాధి ఏపీఓ రామన్న, ఇసి రంగస్వామి,టిఏలు,ఎఫ్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య





## నరకయాతనంగా మారిన..
# ఆర్అండ్‌బి రోడ్డు ప్రయాణం

- కుంటలా తలపిస్తున్న రోడ్డు మార్గంలో నాట్లు వేసిన ఎమ్మెల్యే విరుపాక్షి,నాయకులు
- వెంటనే రోడ్డును మరమ్మత్తులు చేయకపోతే ధర్నా నిర్వహిస్తాం..

**హొళగుంద. మేజర్‌న్యూస్ :** హొళగుంద,ధనాపురం ప్రధాన ఆర్ఆండ్‌బి రోడ్డు మార్గం ప్రయాణికులకు నరకయాతనంగా మారింది. ఏనాటికో రోడ్డును అయితే నిర్మించారు గానీ 26 కిలో మీటర్ రోడ్డుకు అడుగడుగునా కుంటలుగా తలపించే గుంతలు పడి ఉన్నాయి.రోడ్డుపై బస్సులు నడుస్తుంటే అటు ఇటుగా ఊగిసలాడుతు నడుస్తుంది.బస్సులో ప్రయాణించే ప్రయాణికులు ఇదేమి రోడ్డురా నాయనా ఇలా ఉంది నడుం విరిగిపోతాయని రోడ్డును పట్టించుకునే నాథదులేరానంటు వ్యంగ్యంగా విమర్శించారు. రోడ్డు మార్గంలో ఏన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.ద్విచక్ర వాహనాలో వెళ్తున్న వాహనచోధకులు చాలా మంది అదుపు తప్పి ప్రమాదాలకు గురైయారు.కోన్ని సందర్భాలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.రోడ్డును మరమ్మ త్తులు చేయాలని ఏన్నో సార్లు పత్రికలో వార్తలు ప్రచురించిన స్పందన కరువైయాయి. పాలకులు,సంబంధిత శాఖాధికారులు చలనం కూడా లేకుండా ఉన్నారని ప్రయాణికులు దుమ్మేత్తిపోస్తు న్నారు.ఆదోని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు ఈ రోడ్డు మార్గంలో నడుస్తున్నప్పటికి రోడ్డు దుస్థితి కారణంగా చాలా సార్లు బస్సులు ఏదో కారణంగా రోడ్డు మార్గంలో ఆగిపోయాయి.వేరే బస్సు వచ్చేంత వరకు రోడ్డుపై గంటల తరబడిగా వేచి ఉండి బస్సు వచ్చిన తరవాత గమ్యస్థానానికి చేరుకునే పరిస్థితి ప్రయాణికులకు ఏర్పడింది. అధ్వాన్న స్థితికి చేరుకున్నా ఈ రోడ్డు మార్గంలో బస్సులు నడపలేము బాబాయ్ అంటు ఆర్టీసీ డ్రైవర్లు చేతులు ఎత్తేస్తున్నారు.ఎందుకంటే బస్సు ప్లేట్లు కట్ అవుతున్నాయని ప్లేట్లు కట్ అయితే మా జీతాలలో డబ్బులను కట్ చేస్తున్నారని వాపోతు న్నారు.ఆసలే ఆధ్వాన్న స్థితికి చేరుకుని ఉన్నా రోడ్డు కురిసిన వర్షాలకు మరింత ధారుణంగా మారింది.రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోవడంతో ఇవి కుంటలా లేకా రోడ్డునా అనేది పోల్చుకోలేకపోతున్నారు. ఇప్ప టికైనా పాలకులు,ఆర్ఆండ్‌బి శాఖా ఆధికారులు స్పందించి వెంటనే రోడ్డును మరమ్మత్తులు చేపట్టాలని ప్రయాణికులు,వాహనచోధకులు డిమాండ్ చేస్తున్నారు.

**రోడ్డుపై పడిన గుంతల్లో వరి నాట్లు వేసిన ఎమ్మెల్యే విరుపాక్షి,నాయకులు :** హొళగుంద,ధనాపురం ప్రధాన ఆర్ఆండ్‌బి రోడ్డు మార్గంలో అడుగడునా పడినా గుంతలో కురిసిన వర్షాలకు నిలిచిన వర్షపు నీటిలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,వైసీపీ మండల నాయకులు గురవారం వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత వైసీపీ ప్రభుత్వం హయామం లో డబల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగనే ఆ నిధులను రద్దు చేసిందని విమర్శి ంచారు. దాంతో రోడ్డు నిర్మాణం పనులు జరగలేదని చెప్పారు. ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రతి రోడ్డును మరమ్మత్తులు చేయిస్తామన్నారని హామీలు ఇచ్చిన మీరు ఇప్పుడు ఎక్కడికిపోయారని హొళగుంద, ధణాపురం రోడ్డును మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు దుస్థితి గురించి జిల్లా ఇన్‌చార్జీ మంత్రికి దృష్టికి తీసుకెళ్ళానని అయినా ఫలితంలేకుండా పోయిందన్నారు.గోప్పలు చెప్పుకోవడం కాదని ఇలాంటి అధ్వాన్న రోడ్లను మరమ్మత్తులు చేసి చూపాలని అన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటి అంటారని ఏది గ్యారెంటీ లేదని అంతా మోసం అని ఎద్దేవా చేశారు.వెంటనే రోడ్డును మరమ్మత్తులు చేయించకపోతే హొళగుందలో, ధణాపురంలో ధర్నా కార్యక్రమం చేస్తామని ఎమ్మెల్యే ప్రభుత్వానికి హెచ్చరించారు.



## పీర్ల పండుగను ప్రశాంతగా జరుపుకోవాలి
### – డిఎస్పీ ఉపేంద్రబాబు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ఏలాంటి గొడవలు లేకుండా పీర్ల పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు మంత్రాలయం సిఐ రామాంజులు, ఎస్.ఐ విజయ్ కుమార్‌లు పిలుపునిచ్చారు. మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలో పీర్ల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డిఎస్పీ

## దేవళాపురంలో ఘనంగా మొహర్రం వేడుకలు

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బండి ఆత్మకూరు మండల పరిధిలోని పెద్దదేవళాపురం గ్రామంలో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బుధవారం రాత్రి చిన్నబాదుల్లా స్వామి, పెద్ద బాదుల్లా స్వామివార్ల చిన్న సరిగెత్తుతో మొహర్రం వేడుకలు ప్రారంభమయ్యాయి. వేడుకలు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మొహర్రం వేడుకలతో గ్రామంలోని ప్రతి ఇంటిలో ఆనందాలు వెల్లువెత్తాయి. మొహర్రం వేడుకల సందర్భంగా బండిఆత్మకూరు సబ్ఇన్‌స్పెక్టర్ జగన్‌మోహన్ ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిశీలిస్తున్నారు. మొహర్రం పండుగ సందర్భంగా గ్రామ ప్రజలందరూ స్వామివార్లకు పాతేహాల్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మద్యం ప్రియులను హెచ్చరించారు. గురువారం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన మద్యం ప్రియులను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగంగా మద్యం సేవించడం చట్టరీత్య నేరమని, రోడ్లు, పార్కులు, వ్యాపార సముదాయాలు, శివారు ప్రాంతాలలో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే పబ్లిక్ న్యూసెన్స్ కింద పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఐదు నెలల కాలంలో 8140కేసులు నమోదు చేశామన్నారు. ఈ ప్రక్రియ ప్రతిరోజు కొనసాగుతుందన్నారు.



మద్యం ప్రియలను పట్టుకున్న పోలీసులు

## రెండవ రోజు సుపరిపాలనలో తొలి అడుగు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 114వ బూత్‌లో సుపరిపాలన తొలి అడుగు రెండవ రోజు కార్యక్రమాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు తెదేపా నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలందరికి సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ ఖలీలుల్లా ఖాన్, యూనిట్ ఇన్‌చార్జ్ డా.జాకీర్ హుస్సేన్, సీనియర్ నాయకులు అమీర్ హంజా, మండ్ల శంకర్ రెడ్డి, సంజీవరాయ ప్రసాద్, శ్రీనివాసులు, పాల్గొన్నారు.



## విత్తన దుకాణాలు ఆకస్మిక తనిఖీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఏడిఏ ఆంజనేయ నంద్యాల పట్టణంలోని పలు విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డులను పరిశీలించారు. అలాగే విత్తన నిల్వలను, విత్తన అనుమతి పత్రాలను పరిశీలించారు. సరైన ధృవీకరణ లేని సుమారు రూ. 21 లక్షల విత్తనాల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. అలాగే స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఎంఆర్పీ ధరలకే విక్రయించాలని తెలిపారు. విక్రయించిన వాటికి తప్పకుండా రశీదు ఇవ్వాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



స్టాక్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

## చిల్డ్రన్ హోం తనిఖీ



నిరాశ్రయులతో మాట్లాడుతున్న లీలా వెంకట శేషాద్రి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు మిలిటరీ కాలనీ నందు ఇన్ఫాన్ జీసస్ చిల్డ్రన్ హోంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి గురువారం తనిఖీ చేశారు. ఆశ్రమంలోని నిరాశ్రయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమంలోని రికార్డులను అలాగే పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి సూచనల మేరకు చిల్డ్రన్ హోంను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఏమైన సమస్యలుంటే 15100కు కాల్ చేస్తే న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు.

## 41వ వార్డులో సుపరిపాలనకు తొలిఅడుగు



పథకాల బుక్‌లెట్‌ను అందచేస్తున్న పార్వతమ్మ

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పాణ్యాం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ఆదేశాల మేరకు గురువారం టిడిపి నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురా లు కె పార్వతమ్మ 41వ వార్డు 86వ బూత్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తెదేపా సుపరిపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా పార్వతమ్మ మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇంచార్జ్ సుతారు రాఘువేంద్ర, యూనిట్ ఇంచార్జ్‌లు లక్ష్మినారాయణ, ఖాదర్ వలి, షేక్‌షావలి, 79వ బూత్ ఇంచార్జ్‌లు బాలకృష్ణ, వెంకటేష్, 70వ బూత్ ఇంచార్జ్ ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు ఢీకొని మహిళ మృతి





**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** డోన్‌కు చెందిన తల్లీ,కొడుకు పని నిమిత్తం కర్నూలు అగ్రికల్చర్ కార్యాలయానికి బైక్‌పై వస్తుండగా కారు ఢీకొనడంతో తల్లి లక్ష్మీదేవి(56) మృతిచెందగా, కుమారుడు సుదర్శన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ట్రాఫిక్‌పోలీసులు తెలిపిన వివరాల మేరకు గురువారం డోన్ నుండి కర్నూలుకు ఏపి21బిజి 7701అను పల్సర్ బైక్‌పై వస్తూ జాతీయ రహదారి 44 గుత్తి పెట్రోల్ బంకు వద్ద వెనుకవైపు నుండి ఏపి23ఏజె 2345అను నెంబర్ గల కారు డ్రైవర్ అతివేగం, అజాగ్రత్త వల్ల ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తల్లి లక్ష్మీదేవి చికిత్స పొందుతూ మృతిచెందింది. కుమారుడు సుదర్శన్‌కు తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నాడు. సుదర్శన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

# మన శుభ్రతే మన ఆరోగ్యం

- సీజనల్ వ్యాధులను అరికట్టండి..లక్షణాలను గుర్తించండి..
- మలేరియా జిల్లా అధికారి నూకరాజు




సిబ్బందితో మాట్లాడుతున్న మలేరియా జిల్లా అధికారి నూకరాజు

**కర్నూలు మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరం లోని షరీఫ్ నగర్ నందు గల పట్టణ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం తనిఖీ చేసినట్లు మలేరియా జిల్లా అధికారి నూక రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కలిగించేందుకు తనిఖీ చేసినట్లు తెలిపారు. హాస్పిటల్ సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఇంటి పరిసర ప్రాంతాలు, ఇంట్లో నిల్వ నీటిని టబ్బులు, కుండీలలో ఉంచడం ప్రమాదమని ప్రజలకు తెలియజే యాలని ఆదేశించారు. నిల్వ ఉన్న వర్షపునీరు ద్వారా పురుగు గుడ్లు పెట్టి దోమలుగా తయారై ప్రజలను మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ మొదలగు రోగాలు ప్రబలుతాయన్నారు. మలేరి యా, డెంగ్యూ లక్షణాలు జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కడుపునొప్పి, కనుకుడ్ల నొప్పులు శరీరంపై ర్యాసస్ రావడం మొదలగు లక్షణాలు కలిగి ఉంటాయన్నారు. వారంలో ప్రతి గురువారం గర్భవతులను పరీక్షించ డానికి ప్రత్యేక గైనకాలజిస్ట్ వైద్యులు ఆఫిషా అందుబాటులో ఉంటారన్నారు. చు ట్టుపక్కల ప్రాంత గర్భవతులు ఈ సదాం ాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ ఆసుపత్రి నందు గర్భవతులకు అన్ని పరీక్షలు (స్కానింగ్) చేయబడుతుం దన్నారు. గర్భవతులకు అతి ముఖ్యమైన టిఫ స్కానింగ్ మాత్రం అందుబాటులో లేదని ఆ స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకో వాలన్నా రు. ఈ హాస్పిటల్ నందు ప్రతిరోజు 30మంది సందర్శించి వైద్యం తీసుకుంటున్న ట్లు తెలి పారు. ఈ ఆయుష్మాన్ ఆరోగ్య మం దిర్‌కు ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక ఎల్‌జిఎస్ అటెం డర్ కావలసి ఉంద న్నారు. అయితే ఈ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలుపుల ముందు గుర్తుతెలియని మందుబాబుల అరా చకం ఎక్కువగా ఉందని వారు మద్యం సేవిం చి ఆ సుపత్రి అద్దాలను పగలగొట్టి తలుపుల ను పగలగొట్టే ప్రయత్నం చేసినట్లు ఆనవాళ్లు కన బడుతున్నట్లు తెలి పారు. ఈ ప్రక్రియ ప్రతి రెండు, మూడురో జులకు ఒకసారి జరు గు తుందని ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజ లు తెలిపినట్లు వివరిం చారు. ఈ విషయమై సంబంధిత అధికారులు పర్యవేక్షించి ఇలాంటి కార్యక్రమాలకు పాల్ప డిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట షరీన్ నగర్ ఆయు ష్మాన్ ఆరోగ్య మం దిర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకళ, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

# డప్పుకళాకారుల అభివృద్ధికి కృషి చేస్తాం

**– టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమ్మ**



కళాకారులకు డప్పులను పంపిణీ చేస్తున్న గుడిసె కృష్ణమ్మ

**ఆదోని, మేజర్ న్యూస్ :** డప్పు కళాకారు లకు తనవంతుగా కృషి చేస్తానని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. గురువారం బైచిగేరి గ్రామానికి చెందిన టీడీపీ సీని యర్ నాయకుడు బెస్త ఓంకార్ ఆధ్వ ర్యంలో ఎస్సీ కాలనీలో నివసిస్తున్న డప్పు కళాకారులకు 12 డప్పులను ఆదోని మాజీ టీడీపీ ఇంచార్జీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డప్పుకళాకారులను ప్రోత్సహించి ఆదుకోవాలన్నారు. డప్పు కళాకారుల జీవితం చిన్నభిన్నమైందన్నారు. డప్పుకళాకారులకు తనవంతుగా పాటుపడతన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆంజనేయ, దస్తగిరి, డబ్బా రాముడు, ఖాసీం, ఆశోక్, రాజశేఖర్, వెంకటేష్, చిన్నస్వామి, ఆంజి, రాజు, గౌరవుసేని మైనార్టీ సీనియర్ నాయకులు సాదీక్ వలి, లక్ష్మీ నారాయణ, గ్రామ టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 6న గీతా ప్రచార ధామం నందు విశేష కార్యక్రమాలు



మాట్లాడుతున్న గీతారత్న డివి రమణ

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 6న తొలి ఏకాదశిని పురస్కరించుకుని నగరంలోని ఎన్ఆర్ పేటలో గీతా ప్రచార ధామం నందు విశేష కార్యక్రమా లు ఏర్పాటు చేసినట్లు విద్యా ప్రకాశానంద స్వామి, గీతా ప్రచార సంఘం అధ్యక్షులు, గీతారత్న పురస్కార గ్రహీత డి.వి రమణలు తెలిపారు. గురువారం గీతా ప్రచార ధామం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో ఏకాదశికి ఎంతో విశిష్టత ఉందని అందున తొలి ఏకాదశికి ఇంకా ఎంతో ప్రాధాన్యత ఉన్నదని దీనినే శయన ఏకాదశి అని కూడా పిలుస్తారని, ఇంతటి ప్రాశస్తం కలిగిన విష్ణు సంబంధమైన కథలు, పారాయణాలు, అభిషేకాలు, పూజాదికాలు విశేష పుణ్యఫలాన్ని కలిగిస్తాయన్నారు. అందులో భాగంగా ఉదయం 9గంటలకు సామూహిక గోపూజ, విష్ణు సహస్ర నామ పారాయణం, సంపూర్ణ భగవద్గీత పారాయణం, ధార్మిక ప్రముఖులచే ప్రవచ నాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులందరు ఈ మహ త్తరమైన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం సభ్యులు ఇల్లూరి రమణ, సింహాద్రి రమేష్, వాసవీ జగన్నాధ గుప్తా, ప్రచార కార్యదర్శి మహాబలేష్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత, శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళానిల యం నిర్వాహకురాలు బి నాగమల్లేశ్వరమ్మ, టిటిడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డా. మల్లు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మినిస్ట్రీయల్ స్టాఫ్, ఆసుపత్రి సిబ్బందితో సమీక్ష

**– ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయాలి**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఆసుపత్రి మినిస్ట్రియల్ స్టాఫ్ సీట్ల మార్పుపై సమీక్ష నిర్వహించి మినిస్ట్రియల్ స్టాఫ్ సీట్లు మార్పు చేస్తూ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చి ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తానని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ప్రభుత్వ వైద్యశాలలో మినిస్ట్రియల్ స్టాఫ్, ఆసుపత్రి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినిస్ట్రియల్ స్టాఫ్ సెక్షన్ వారిగా వారు ఎవరెవరు ఏపని చేస్తున్నారో వారి పనితీరును పరిశీలించినట్లు తెలిపారు. అలాగే ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల పనితీరును పరిశీలించి వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఈ ఉద్యోగులు డ్రెస్ కోడ్, ఐడి కార్డు, ఎఫ్ఆర్ఎస్ సమయపాలనలో ఉండి విధులు నిర్వర్తించాలని లేనియడల వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంఆర్‌టి మెడికల్ అండ్ రికార్డ్ సెక్షన్ పేషెంట్లకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండ త్వరగా డెత్, డేట్ ఆఫ్ బర్త్ ధృవపత్రాలను పంపిణీ చేయాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటించి ఎఫ్ఆర్ఎస్ హాజరు తప్పకుండ వేయాలని తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ డా. పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, ఏఓ శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో మెరుగైన వైద్యం

**:– మెడికల్ ఆఫీసర్ సైలిష్ కుమార్**



కల్లూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరం లోని కల్లూరు ప్రాంతంలో ఉన్న ఆ యుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు వై ద్యం కోసం ప్రజలు అధిక సంఖ్య లో వస్తున్నారని మెడికల్ ఆఫీసర్ డా సైలిష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ వారంలో కొన్ని రోజులు 50నుండి 70మంది వరకు వైద్యం కోసం వస్తున్నారని వారందరికి వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రతి సోమవారం 100నుండి 120మందికి పైగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నగరానికి నడిబొడ్డున ఉన్నందున కల్లూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రజలు ఎక్కువగా వస్తున్నట్లు తెలిపారు. ఈ ఆసుపత్రి నందు నెలకు 10మంది గర్భవతులకు ప్రసవం చేస్తున్నామన్నారు. గర్భవతుల ప్రసవం దగ్గర కచ్చితంగా ఒక కాంటిజెంట్ వర్కర్ ఉండాలని అయితే ఈ ఆసుపత్రికి ఆ వర్కర్ లేరని ఒక స్టాఫ్ నర్సు కూడా తక్కువగా ఉన్నట్లు తెలిపారు.

# హైరిస్క్ గర్భవతుల సేవలపై శిక్షణ



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వైద్యులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఆసుపత్రిలో ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులలో పనిచేసే వైద్యులకు హైరిస్క్ గర్భవతులకు అందించవలసిన సమగ్ర సేవలపై గురువారం ఆర్మాన్ సంస్థ రెండురోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. శాంతికళ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శాంతికళ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాతా శిశు సంరక్షణకు నిరంతరం కృషి చేయాలన్నారు. గర్భవతి నిర్ధారణ అయిన వెంటనే తగిన వైద్య పరీక్షలు చేయాలన్నారు. సమయానికి స్కానింగ్ పరీక్షలు, వైద్య సేవలు అందిస్తూ ప్రసవం సురక్షితంగా అయ్యేవిధంగా చూడా లన్నారు. పరీక్షలు, వైద్య సేవల వివరాలను మాతా, శిశు సంరక్షణ కార్డులో పొందుపరచాలన్నారు. డాక్టర్ రోహిణి, డాక్టర్ భావనల ప్రెసెంటేషన్ ద్వారా గర్భిణి స్త్రీలలో ప్రమాదకర పరిస్థితులను ముందు గానే అంచనా వేసి క్షేత్రస్థాయి నుంచి స్పెషలిస్ట్ స్థాయి వరకు తీసుకో వాల్సిన జాగ్రత్తలు, ఫాలోస్ విధానాన్ని క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి నాగప్రసాద్, జిల్లా రాష్ట్రీ య బాల స్వస్థ్యా కార్యక్రమ సమన్వయకర్త డా. మహేశ్వర ప్రసాద్, సంచార చికిత్స కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డా. రఘు, డిపిఎంఓ డా. ఉమా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల డాక్టర్ రత్నకుమారి, డా. శ్రావ ణి, డిపిఓ విజయరాజు, గణాంకాధికారి హేమ సుందరం, డిపిహె చ్ఎన్ఓ అన్నపూర్ణ డెమో శ్రీనివాసులు శెట్టి, పిహెచ్ఎన్ మీనాక్షి, ఆరో గ్య, విద్యా బోధకులు పద్మావతి, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్‌లు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ధర్నా

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** గత రెండు నెలలుగా తమ న్యాయ మైన కోరికలను పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మి కులు, ఔట్‌సోర్సిగ్ ఉద్యోగులు ధర్నా చేస్తున్నా అధికారులు పట్టించు కోకపోవడమే కాకుండ శాంతియుతంగా ధర్నా చేస్తున్న తమ టెంటును తీసివేయడం అన్యాయమని మున్సిపల్ కార్మికులు ప్రజలు మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లకుండ గురువారం గేటు ముందు 50మందితో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మనోహర్, కర్నూలు కార్పొరేషన్ అధ్యక్షు లు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గత రెండు నెలలుగా కార్పొరేషన్ కార్యాలయం ముందు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ధర్నా నిర్వహిస్తున్నామని అయితే అధికారులు తమపై వివక్ష చూపుతూ పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రధానంగా టెక్నికల్, నాన్ టెక్నికల్ ఉద్యోగుల జీతాలు పెంచాలని, విధి నిర్వహణలో చనిపోతే కార్మికుడి కుటుంబానికి రూ.10లక్షలు, అంగవైకల్యం పొందిన వారికి రూ.5లక్షలు ఇస్తూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సీనియార్టీ ప్రాతిపదికన జీతాలు చెల్లించాలని ప్రధానంగా కార్మికులకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలని ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే బుధవారం అకస్మాత్తుగా కార్పొరేషన్ ఉద్యోగుల సభావేదికను కూల్చడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అందుకే ఉద్యోగులు, ప్రజలు లోపలకు వెళ్లకుండ గేటు ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, నాగన్న, మద్దిలేటి, సుశీల, రమాదేవి, ఆరోగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రగ్బీ క్రీడాకారిణికి ఆర్థిక చేయూత




క్రీడాకారిణికి ఆర్థిఖ సహాయం అందిస్తున్న మాజీ మేజిస్ట్రేట్ అనురాధ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 7నుంచి 8వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరగబోయే జాతీయ స్థాయి జూనియర్ రగ్బీ పోటీలకు జిల్లాకు చెందిన శృతి ఎంపికైనట్లు జిల్లా రగ్బీ సంఘం అధ్యక్షుడు సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియం నందు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి శృతికి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ మాజీ మేజిస్ట్రేట్ బిటి అనురాధ ఆర్థిక ప్రోత్సహాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీల్లో పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.

# సుపరిపాలనతో ప్రజల వద్దకు..!



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రాక్షస పాలన నుండి విముక్తి పొందిన ప్రజలు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలనలో సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 19వ వార్డు ఇంద్ర నగర్ లో ఎమ్మెల్యే పర్యటించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు కరపత్రాలను అందించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ సుపరిపాలన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేశా మన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలు ఉన్నా అంత మంది కి తల్లికి వందనం నగదు అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయు డుకే దక్కుతుందన్నారు. గత ఎమ్మెల్యే గాజుల ప్రాజెక్టు ఒక చుక్క నీరు తెచ్చిన పరిస్థితి లేదని, ఏడది కాలంలో నిండుకుండల నింపి పెట్టడం జరిగిందన్నారు. మరో నాలుగేళ్లలో మరిన్ని మంచి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ముందుకు వస్తామని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టు ద్వా రా పట్టణానికి 24 గంటలపాటు తాగునీరు అందించి కార్యక్రమాన్ని శ్రీకా రం చూడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి అందిస్తున్నామని తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని సొసై టీల ద్వారా నాణ్యమైన యూరియా అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తు తం రైతులకు యూరియా ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు మాచా ని మహేష్, వార్డు ఇంచార్జి వీరేంద్ర, రాము, పార్టీ కౌన్సిలర్లు, ఇంచార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** పట్టణంలోని సామిల్ వీధిలో గురువారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. సామిల్ వీధిలో పర్యటించి ప్రజల ఇళ్లకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జోరు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, జిల్లా టిటిడి అధ్యక్షులు, టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్, టీడీపీ నాయకులతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వచ్చిన వెంటనే దశలవారీగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. డీఎస్సీ నోటిఫికేషన్ , దీపం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల ను, తల్లికి వందనం వంటి హామీలన్నింటినీ ఇప్పటికే నెరవేర్చడం జరిగిందని ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని కూడా కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కౌన్సిలర్ హుస్సేన్ భాష, సిద్ధం రెడ్డి జాఫర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాలీశ్వర్ రెడ్డి ,అనంతరామ సుబ్బారెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ ఇంఛార్జ్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ ఇంఛార్జి రాఘువేంద్రరెడ్డి పేర్కొన్నారు. గురువారం మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘువేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ముందుగా గ్రామ టీడీపీ నాయకులు బావిగడ్డ రాఘున్న, మల్లయ్య, భీమన్నలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికెళ్ళి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు కరపత్రాలు అందించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, గోపాల్‌రెడ్డి, చావిడి వెంకటేష్, వరదరాజులు, డిసి తిమ్మప్ప, చట్నేహళ్ళి నాగేష్, వరదరాజులు, నరసింహాచారి, పవన్ కుమార్, లింగప్ప, వీరారెడ్డి, నరసింహులు, గోపాల్, కల్లుదేవకుంట నాయకులు రాగన్న, భీమయ్య, మల్లయ్య, మహేష్ నాయుడు, ఈడిగ రాగన్న అబ్రహం, ప్రభుదాసు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి బైరెడ్డి, శబరి, ఎమ్మెల్యే కోట్ల, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ః** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పక్కా ప్రణాళికతోనే ప్రజల కోసం సంక్షేమం వైపు అడుగులు వేస్తుందని నంద్యాల జిల్లా ఎంపి బైరెడ్డి శబరి, డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు అన్నారు. గురువారం పట్టణంలోని 10వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఎంపి బైరెడ్డి శబరి, డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10వ వార్డులో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో డోర్ టూ డోర్ తిరుగుతూ ప్రజలకు వివరించారు. అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే ప్రణాళికల గురించి ప్రజలకు వివరించి, ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజల వద్దకు పాలన కాదు, ప్రజల మద్యే పాలన, ఇంటింటికి సుపరిపాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** ఇంటింటికి సంక్షేమం అందించడం ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యపడిందని తెలుగుదేశం పార్టీ నాయకులు గడ్డం ప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దపూదిళ్ళ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గడ్డం ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగు కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో గడ్డం ప్రసాద్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెంచులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నాగరిక ప్రపంచానికి దూరంగా మారుమూల అటవీ ప్రాంతంలో జీవనం సాగిస్తున్న చెంచులకు అన్ని వసతులు , సంక్షేమ పథకాలు అందజేస్తు వారి అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బైర్లూటి చెంచుగూడెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే బుడ్డా పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యేకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పుష్పగుచ్చాలు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు అందిన లబ్దిదారులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాభివృద్ధిపై చెంచులకు వివరించారు. అలాగే చెంచుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ చెంచుల సంక్షేమాభివృద్ధే తన ధ్యేయమని , చెంచులు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనకు తెలియజేయాలని అన్నారు. చెంచుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పాటు నిధులు కేటాయించడం జరుగుతుందని, ప్రతి సంక్షేమ పథకాన్ని చెంచులకు అందేలా చూసి నాగరిక ప్రపంచలోకి తెచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. సంక్షేమ పథకాలు అందకపోతే ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరికి ఇళ్ళ నిర్మాణాలు చేపడతామని , అన్ని వసతులు కల్పిస్తు వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానుల, బైర్లూటి గూడెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**పాములపాడు మేజర్‌న్యూస్ :** జరిగిన అభివృ ద్ధి ప్రజలకు వివరించడం కోసమే ఈ సుప రిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంరాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్యఅన్నారు. గురువారం సుపరిపా లనకు తొలిఅడుగుకార్యక్రమం మండల పరిధిలోని భాను ముక్కలవాడాల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అభివృద్ధి చేసి ప్రజల ముందుకు వచ్చామని ఇంటింటికి తిరిగి సంక్షేమం, జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ను ప్రజలకు వివరించారు. పింఛన్లను పెం చామని,ఉచితగ్యాస్‌సిలిండర్లు, ఎంతమంది పిల్లలు ఉన్న ఇంతమందికి తల్లికి వందనం అమలు చేశామన్నారు. గత ప్రభుత్వం 2019 ఎన్నికల్లో ప్రజలకు మోసపూరిత మాట లు చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు అన్న క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నామని ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదే శ్ రాష్ట్రాన్ని దేశం లోనే అగ్రస్థానంలో నిల పడమే సీఎంచంద్రబాబు ధ్యేయమని కొని యాడారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలు అన్నిఒక్కొక్కటిగా నెరవేర్చుకుం టూ పోతు న్నామని ప్రజలకు అన్ని గుర్తు ఉంటాయని మోసపూరిత మాటలకు ప్రజలు నమ్మరని అన్నారు. ఈ మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ రవీంద్రారె డ్డి, టిడిపినాయకులు బండ్లమూరి వెంకటే శ్వరరావు,జూటూరు మధు సూదన్, తిమ్మా రెడ్డి,ఉన్నంరాము, రాయపాటిగోవిందు, లక్ష్మీ కాంత్‌రెడ్డి,ఆదిరెడ్డి, మోహన్ గౌడ్,జనా ర్దన్‌రె డ్డి,కరీంభాషా,వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచులు మల్లేశ్వర్‌రెడ్డి, వరప్రసాద్ పాల్గొన్నారు.

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ :** మండల పరిధిలోని భానుముక్కల గ్రామంలో ఇద్దరు వ్యక్తులకు సీఎంరిలీఫ్ ఫండ్‌చెక్కులను ఎమ్మె ల్యే జయసూర్య గురువారం అందజే శారు. తీరం మోకేశ్వరుడురూ.70,000 షేక్ గౌసి యాకు రెండు లక్షలు చెక్కులను ఎమ్మెల్యే వారి ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలోఉన్నవారిని ఆదుకో నేందుకే సీఎం సహాయ నిధి ఎంతగానో దోహదపడుతోందన్నారు. టీడీపీ నాయకుడు మాంద్ర సురేంద్రనాథ్‌రె డ్డి, కడి యం వెంకటేశ్వర్లు, మండల కన్వీన ర్ రవీంద్రారెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వరరావు ఉన్నం రాము,గోవిందు, పాల్గొన్నారు.



**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అధికారం చేపట్టిననాటి నుంచి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని పరమటూరు తెలుగుదేశం పార్టీ నాయకులు సాయిబాబారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. రెండవ రోజు గురువారం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్ళి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిర్వహిస్తున్న పరిపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని కడమల కాల్వ గ్రామంలో కేసీకెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి , సంక్షేమం తన రెండు కళ్ళులా భావించి పరిపాలన సాగించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మధన భూపాల్, చిన్న పాపయ్య, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



బి తాండ్రపాడు గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెదేపా సీనియర్ నాయకులు కెడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిల ఆదేశాల మేరకు గురువారం మండలంలో బి తాండ్రపాడు గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల అధ్యక్షులు బుర్ల వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జ్ యేసు రాజు, బి తాండ్రపాడు గ్రామ సర్పంచ్ జయన్న, ఎంపిటిసి మద్దిలేటి, జిజిహెచ్ హాస్పిటల్ మెంబర్ రామాంజనేయులు, ఉమ్మడి కర్నూలు జిల్లా నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విజయ కుమార్, బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, రాము, గౌసియా బేగం, పద్మ, సుంకులమ్మ, రామకృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నతస్థాయికి ఎదుగుతారు ..డీఎస్పీ ఉపేంద్ర


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ఉపేంద్ర

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క విద్యార్థి విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని విద్య పట్ల అంకిత భావంతో ఉండాలని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని హెచ్ కైరవాడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్ట పడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని అందుకు కష్టపడాల్సి వస్తుందన్నా రు. మనం కన్న కలలను సాకారం చేసుకునేందుకు ఎదురయ్యే కష్టాను ఇష్టాంగా మర్చు కొని పోరాడాల న్నారు.పెద్దలనుగౌరవించాలని తనపనులుతామే చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ప్రతి విద్యార్థిని మహిళల కోసం ఉన్న చట్టాలను తెలుసుకోవాలని, మూఢనవ మ్మకాలను నమ్మకోరాదని తెలిపారు. చట్టాలను గురించి వివరించారు. సీఐ విజవయభాస్కర్ గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి, రాజేష్, గురునాథ్ రెడ్డి, ఉలిసెప్ప, పెద్దయ్య, ఉపాధ్యయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అఖిలప్రియను కలిసిన సిరివెళ్ల తహాశీల్దార్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** సిరివెళ్ల మండలం నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయశ్రీ గురువారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరంఎమ్మెల్యే తాహసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.



# 7వ రోజు ఇమామే హసన్, హుసేన్ పీర్ల ఊరేగింపు



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :**10రోజులపాటు చాగలమర్రిలో నిర్వహించే మొహర్రం పండుగ వేడుకలలో భాగంగా 7వ రోజు గురువారం రాత్రి స్థానిక పోలీసు స్టేషన్ సమీపంలోని మకానంలో కోలువు దీరిన శ్రీహజ్రత్ ఇమామే హసేన్, ఇమామే హుసేన్ పీర్ల ఊరేగింపు వందలాదిగా తరలి వచ్చిన భక్తుల మధ్య సాంప్రదాయ మేళతాళాలతో అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లకు దారి పోడవున భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించి, తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ ఊరేగింపు కార్యక్రమం పోలీసు స్టేషన్ వద్ద నున్న మకానం నుండి ప్రారంభమై మేయిన్ బజార్ మీదుగా అరబ్ మస్జిద్, చిన్నమకానంలోని శ్రీలాల్స్వామి మకానం వద్ద ఫాతేహాలు నిర్వహించి అలాగే రచ్చబండ, పెద్దమకానం నుండి మొయిన్ బజార్ మీదుగా వెళ్ళి సోమవారం తెల్లవారుజామున తిరిగి మకానానికి చేరుకుంది.

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు.. కౌన్సిలర్ వహిద్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అని టీడీపీ కౌన్సిలర్ వహిద్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు17వవార్డులో బూత్ నెంబర్ 156లో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వంఏర్పడి ఏడాది గడిచిందని, ఏడాదిలోనే రాష్ట్ర అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంద న్నారు. ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా ఎంతమందికి ఇచ్చిన ఘనతసీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కామర్తి మహేష్, నాయకులు ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను అందజేస్తున్న నాయకులు

# టీడీపీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం


ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలో 246బూత్ ఆయన స పరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఏర్పడిన ఏడాది కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి. ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో గోనెగండ్లలోని మండలంలోని పలు గ్రామాలలో రూ.4.65కోట్లతో సీసీ రోడ్డు, డ్రైనేజి ఏర్పాట చేశారని తెలిపారు. మండలం లోని ప్రతి గ్రామంలో టీడీపీ బలమైన కారకర్తలను కలిగి ఉన్నారని వచ్చే స్థానిక ఎన్నికలలోపు మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహకారంతో మరింత బలపడుతుదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఫకృద్దీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తొలి అడుగుకు నాంది

**గడివేముల,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా గురువారం నాడు గడివేముల మండలము బూజునూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొని,ఇంటింటికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వచ్చి కూటమి ప్రభుత్వం ఇచ్చే పథకాలపై ప్రజలకు వివరించారు. ప్రజలు చెప్పిన సమస్యలను సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈసందర్భంగాఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రశాంతత, అభివృద్ధి భరోసానిస్తుంటే, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో రాష్ట్రంలో ఆరాచకన్నీ,అశాంతతను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఏమైతే హామీలు ఇచ్చామో వాటిని అమలు చేస్తున్నామునితెలిపారు. రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమం చేస్తున్నామని దాంతోపాటు అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు. గని గ్రామ చెరువుకు తుమ్ సౌకర్యం త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. సుపారిపాలతో తొలి అడుగు కార్యక్రమంలో బూజునూరు గ్రామంలో పాల్గొనటానికి వచ్చిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండలాధ్యక్షులు కొంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సీతారాంరెడ్డి, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, యువ నాయకుడు దిలీప్ కుమార్ రెడ్డి, వంశి రెడ్డి, మద్దిలేటి రెడ్డి, నీటి సంఘం చైర్మన్ పంట రామచంద్రారెడ్డి, పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నజాల గీత, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, జయంత్ రెడ్డి, ఎస్ ఎ రఫిక్, ఫరూక్, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

# కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రగతి-కేడిసిసి చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి

**-ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి సాగిన సూపరిపాలన లో ముందడుగు**
**-నాయకుడి రాకతో భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో గురువారం టీడీపీ మండల కన్వినర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సూపరిపాలనలో ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేడీసీసీబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి ముందుగా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నుండి ఘనస్వాగతం లభించింది. అనంతరం గ్రామంలో నాయకులతో కలసి గడపగడపకు తిరిగి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసున్నారు. ఆయన దృష్టికి ఎక్కువగా పెన్షన్ సమస్యలు విన్నవించుకోగా అందుకు ఆయన కూటమి ప్రభుత్వం యాభై ఏండ్లు నిండి అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించే దిశగా ఆలోచిస్తుందని అందుకు కొంత సమయం పడుతుందని చెప్పుకొచ్చారు.


కార్యక్రమంలో పాల్గొన్న కేడిసిసి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

అనంతరం గ్రామంలో వెలసిన పీర్లదేవులను దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వినర్ చంద్రశేఖర్,చిన్న తిమ్మప్ప, ఎంపీటీసీ ఈరన్న గౌడ్,అమర్నాథ్,ధనుంజయ్, భీమన్న,కొత్తకోట హరి,బాలాజీ వెంకటేష్,సత్యారెడ్డి, రాముడు,పి.నాగరాజు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం దిశగా చంద్రబాబు సుపరిపాలన

◆ **'సుపరిపాలనపై తొలి అడుగు' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వ సుపరిపాలన కొనసాగుతోంది' అని ఆదోని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. 'సుపరిపాలనపై తొలి అడుగు' ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ఆయన రెండవ రోజు ఆదోని పట్టణంలోని ఒకటవ వార్డులో గురువారం ప్రారంభించారు. ఏపీ సీఎం కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భూపాల్ చౌదరి, మారుతి నాయుడులతో కలిసి ఆయన ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మాట్లాడుతూ విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వికాసంవైపు నడిపిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఎప్పటికప్పుడు సమన్వయంతో కలిసి పని చేస్తున్నాయని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ఏపీ సీఎం కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ పార్వతి, టీడీపీ సీనియర్ నాయకులు రామస్వామి, వాల్మీకి వెంకటేష్, వాల్మీకి బాబుల్ నాయుడు, శ్రీరాములు, గోపాల్ రెడ్డి, ఫకృద్దీన్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, అయ్యన్న, మారుతిరావులు పాల్గొన్నారు.


ఏడాది కూటమి పాలన గురించి ప్రజలకు వివరిస్తున్న దృశ్యం

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి అన్నారు. గురువారంనాడు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో వారు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఒక్క బనగానపల్లె నియోజకవర్గం నుండే కాక నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం మంత్రి బి.సికి వినతీపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నామని అన్నారు. వచ్చిన అర్జీలలో కొన్నింటికి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వార ఆదేశాలు జారీ చేశారు. అర్జీలన్నీంటిని ఆయా శాఖల అధికారులకు పంపించి వారి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి బి.సి తెలిపారు.



# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING ODD MAN OUT

(గత సంచిక తరువాయి.....)

**46. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 840 బి. 1295

సి. 4625 డి.9800

జవాబు :

ఎ. $840=29^2-1=29\times29=841-1=840$.

బి. $1295=36^2-1=36\times36=1296-1=1295$

సి. $4625=68^2+1=68\times68+1=4624+1=4625$. ఇది భిన్నమైనది. ఎందుకంటే ఇక్కడ ఖచ్చిత వర్గమూలానికి 1 కలిపితే 4625 వస్తున్నది. కాబట్టి మిగిలిన వాటిలో 1 తీసివేయబడింది.

డి. $9800=99^2-1=98\times98-1-9801-1=9800$

**47. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. న్యాయం బి. సుప్రీంకోర్టు

సి. హైకోర్టు డి. సెషన్స్ కోర్టు

జవాబు :

ఎ. న్యాయం భిన్నమైనది. మిగిలిన మూడు కోర్టులు న్యాయం కాపాడుటకు కృషి చేస్తాయి.

**48. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 248 బి. 339

సి. 444 డి. 111

జవాబు :

ఎ. 248లో 2×4=8. ఇందులో మొదటి రెండు సంఖ్యల లబ్ధం మూడవ సంఖ్య వస్తుంది.

బి. 339లో 3×3=9. ఇందులో కూడా మొదటి రెండు అంకెల లబ్ధం మూడవ అంకె వస్తుంది.

సి. 444లో మాత్రం 4×4=16. ఇది భిన్నమైనది. ఇందు మూడవ సంఖ్య 4 మాత్రమే ఉంది.

డి. 111లో 1×1=1. ఇందులో కూడా మొదటి రెండు అంకెల లబ్ధం మూడవ అంకెకు సమానం.

**49. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. ఈసల్ బి. బ్రష్

సి. పెయింట్ డి. ఫ్యాబ్రిక్

జవాబు :

(డి) ఫ్యాబ్రిక్ పెయింట్‌కి సంబంధించినది కాదు. భిన్నమైనది. మిగిలిన మూడు పెయింట్‌కి సంబంధించినవి.

**50. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 36-54 బి. 63-52

సి. 72-35 డి. 68-001

జవాబు :

ఎ. 36-54లో $3^2+6^2=9+36=45$. దీనిని రివర్స్‌లో రాయగా 54 వస్తుంది.

బి. 63-52లో $6^2+3^2=36+9=45$. దీనిని రివర్స్‌లో రాయగా 54 వస్తుంది. ఇది తప్పు ఇది భిన్నమైనది. 52 రావాలి.

సి. 72-35లో $7^2+2^2=49+4=53$. దీనిని రివర్స్‌లో రాయగా 35 వస్తుంది.

డి. 68-001లో $6^2+8^2=36+64=100$. దీనిని రివర్స్‌లో రాయగా 001 వస్తుంది.

పై నాలుగింటిలో (బి) అనేది భిన్నమైనది.

**51. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. (40,140) బి. (75, 262.5)

సి. (25, 86.5) డి. (50,175)

జవాబు :

ఎ. (40, 140)లో 40×3.5=140 అవుతుంది.

బి. (75, 262.5) లో 75×3.5= 262.5 అవుతుంది.

సి.(25, 86.5) లో 25×3.5=87.5. ఇది భిన్నమైనది. 86.5 రావాలి.

డి. (50, 175)లో 50×3.5=175 అవుతుంది. పై నాలుగింటిలో (సి) భిన్నమైనది.

**52. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. విద్యార్థి-చదువు బి. కార్మికుడు-శ్రమ

సి. గడ్డపార-వ్యవసాయం డి. వైద్యుడు-చికిత్స

జవాబు :

(సి) భిన్నమైనది. గడ్డపార-వ్యవసాయం ఇది తప్పు. ఇక్కడ రైతు-వ్యవసాయం అని ఉండాలి. మిగిలిన మూడు ఛాయిస్‌లలో వ్యక్తులను వారి వారి పనులను పోల్చడం అయింది.

**53. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. హైడ్రో మీటర్ బి. కిలోమీటర్

సి. లాక్టోమీటర్ డి. థర్మామీటర్

జవాబు : (బి) కిలోమీటర్ దూరము కొలుచుటకు వాడతారు. ఇది భిన్నమైనది.

ఎ. హైడ్రోమీటర్ ద్రవాల సాంద్రత కొలుచుటకు.

బి. లాక్టోమీటర్ పాల సాంద్రత కొలుచుటకు.

డి.థర్మామీటర్ ఉష్ణోగ్రత కొలుచుటకు ఉపయోగిస్తారు.

**54. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 95 బి. 174 సి. 287 డి. 1

జవాబు :

ఎ. $95=5^3-5^2-5^1=125-25-5=95$

బి. $174=6^3-6^2-6^1=216-36-6=174$

సి. $287=7^3-7^2-7^1=383-49-7=287$

డి. 1=1-1-1=1-1-1=-1 భిన్నమైనది.

**55. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. స్వేచ్ఛ - సుఖం

బి. స్వతంత్రము - ఆనందము

సి. కోరికలు - బాధ డి. దుఃఖము - బాధ

జవాబు : (సి) భిన్నమైనది. కోరికలు - బాధ సరైనది

Which chicken is different?




## భిన్న పరీక్ష

కాదు. మిగిలిన మూడు సమానంగా జత చేయబడినాయి.

**56. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. బల్బు - ఫిలమెంట్

బి. మోటారుకారు - ఇంజన్

సి. గడియారము - కీ డి. మనిషి - తెలివి

జవాబు : బల్బుకి ఫిలమెంటు, మోటారుకి ఇంజన్, గడియారానికి కీ అనేది ముఖ్యమైనది. (డి) భిన్నమైనది. మనిషికి తెలివికన్నా గుండె అనేది చాలా కీలకమైనది.

**57. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 9408 బి. 7743

సి. 624 డి. 962

జవాబు :

ఎ.$9408=97^2-1=97x97-1=9409-1=9408$

బి.$7743=88^2-1=88x88-1=7744-1=7743$

సి. $624=25^2-1=25x25-1=625-1=624$

డి. 962 అనేది భిన్నమైనది. ఎందుకంటే 32-1=32x32-1=961-1=960 అయితే లెక్క ప్రకారం 962 కాదు.

58. క్రింది వానిలో భిన్నమైనది ఏది?

ఎ. 20,21 బి. 6,8

సి. 7,24 డి. 7,9

జవాబు :

ఎ. 20,21

$20^2=20x20=400$

$21^2=21x21=441$

$20^2+21^2=400+441=841$

841 కి వర్గమూలము చేయవచ్చు.

బి. 6,8

$6^2=6x6=36$

$8^2=8x8=64$

$6^2+8^2=36+64=100$

100కి కచ్చితమైన వర్గమూలము సాధ్యము అవుతుంది.

సి. 7,24

$7^2=7x7=49$

$24^2=24x24=576$

$7^2+24^2=49+576=625$

625కి వర్గము సాధ్యము అవుతుంది.

డి. 7,9

$7^2=7x7=49$

$9^2=9x9=81$

$7^2+9^2=49+81=130$

130కి వర్గమూలము సాధ్యము కాదు. ఇది భిన్నమైనది.

**59. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 24,600 బి. 96, 9712

సి. 1,2 డి. 0,0

జవాబు :

ఎ. 24, 600

$24^2=24x24=576+24=600$

బి. $96^2=96x96=9216+96=9312$ కాని లెక్క ప్రకారం 9712. ఇది భిన్నమైనది.

సి. 1,2

$1^2=1x1=1+1=2$ అవుతుంది.

డి. 0,0

$0^2=0x0=0$ అవుతుంది.

**60. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 30 బి. 240 సి. 1020 డి. 3115

జవాబు :

ఎ.$30=2^5-2=2x2x2x2x2-2=32-2$ = 30 అవుతుంది.

బి. $240=3^5-3$ = 3x3x3x3x3-3 = 243-3 =240 అవుతుంది.

సి. $1020=4^5-4=4x4x4x4x4-4=1024-4$ =1020 అవుతుంది.

డి. $3115=5^5-5=5x5x5x5x5-5=3125-5$ =3120.

కాని లెక్క ప్రకారం 3115. ఇది తప్పు. కావున ఇది భిన్నమైనది.

**61. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 45, 112.5 బి. 75, 187.5

సి. 15, 37.5 డి. 66, 175

జవాబు :

ఎ. 45, 112.5=42×2.5=112.5

బి. 75, 187.5=75×2.5=187.5

సి. 15, 37.5=15×2.5=37.5

డి. 66, 175=66×2.5=165. కాని లెక్క ప్రకారం 175 ఉంది. కావున ఇది భిన్నమైనది.

**62. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ.82, 34 బి. 33, 9

సి. 44, 12 డి. 62, 20

జవాబు :

ఎ. 82, 34

$82=(8^2+2^2)/2=(64+4)/2=68/2=34$

బి. 33, 9

$33=(3^2+3^2)/2=(9+9)/2=18/2=9$

సి. 44, 12

$44=(4^2+4^2)/2=(16+16)/2=32/2=16$

కాని లెక్క ప్రకారం 12. ఇది భిన్నమైనది.

డి. 62, 20

$62=(6^2+2^2)/2=(36+4)/2=40/2=20$

**63. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 1740 బి. 9282

సి. 15640 డి. 2

జవాబు :

ఎ. 1740

$12^3=12\times12\times12=1728$

$12^3+12=1728+12=1740$

బి. 9282

$21^3=21\times21\times21=9261$

$21^3+21=9261+21=9282$

సి. 15640

$25^3=25\times2\times525=15625$

$25^3+25=15625+25=15650$

కాని లెక్క ప్రకారం 15640. ఇది భిన్నమైనది.

డి. 2

$1^3=1\times1\times1=1$

$1^3+1=1+1=2$

**64. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ.ఎ బి.ఇ సి. డి డి. కె

జవాబు : ఇచ్చిన నాలుగు అక్షరాలలో (డి) భిన్నమైనది. ఇది ఒంపు (కర్వ్) ఉంది. మిగిలిన ఎ,ఇ,కె అక్షరాలకి ఒంపు లేదు.

**65. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. 1413, 9 బి. 2221, 7

సి. 6642, 18 డి. 7211, 10

జవాబు :

ఎ. 1413 అంకెలను విడిగా కూడాలి. 1+4+1+3=9 వచ్చింది.

బి. 2221 అంకెలను విడిగా కూడగా 2+2+2+1=7 వచ్చింది.

సి. 6642 అంకెలను విడిగా కూడగా 6+6+4+2=18 వచ్చింది.

డి. 7211 లోని అంకెలను విడిగా కూడగా 7+2+1+1=11 వచ్చింది. లెక్క ప్రకారం 10 ఉంది. కావున ఇది భిన్నమైనది.

**66. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**

ఎ. పి(37) బి. ఎన్(17)

సి. ఆర్ (66) డి. జడ్(40)

జవాబు :

ఎ. పి(37) - ఇంగ్లీష్ అక్షరాలలో 'పి' స్థానం 16 $16=1^2+6^2=1+36=37$.

బి. ఎన్(17) - ఇంగ్లీష్ అక్షరాలలో 'ఎన్' స్థానం 14. $14=1^2+4^2=1+16=17$.

సి. ఆర్(66) - ఇంగ్లీష్ అక్షరాలలో 'ఆర్' స్థానం 18. $18=1^2+8^2=1+64=65$

ఇది భిన్నమైనది. లెక్క ప్రకారం ఆర్(66) ఉన్నది.

డి. జడ్ (40) - ఇంగ్లీష్ అక్షరాలలో 'జడ్' స్థానం 26

Dr.M.Reddi Ramu,
Professor
Viswam Engineering College, Madanapalli



సూర్య www.suryaa.com



# కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారు



పథకాలను వివరిస్తున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లె,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర రోడ్లు,భవనాలు,పెట్టుబడులు,మౌళిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసిన నేఫథ్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా గురువారం బనగానపల్లె మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో రెండో రోజు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఇంఇటింటికి తిరుగుతూ ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు.అనంతరం నిర్వహించిన సభలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తూ, సూపర్ సిక్స్ ను విజయంతంగా అమలు చేస్తున్నామన్నారు.వైసీపీ ప్రభుత్వంలో ఏడాదికి పెన్షన్ రూ. 250 మాత్రమే పెంచి, ప్రజలను 5 ఏళ్ల పాటు మభ్య పెడితే, రాష్ట్ర టీడీపీ ప్రభుత్వం ఒకేసారి రూ. 3 వేల నుంచి 4 వేలకు పింఛన్ పెంచిందన్నారు.గత వైసీపీ విధ్వంస పాలనకు.. నేటి సంక్షేమ – అభివృద్ధి – సుపరిపాలనకు ఉన్న వ్యత్యాసం ప్రజలు గమనిస్తున్నారన్నారు.రాష్ట్రంలో నేడు రాష్ట్రంలో రోడ్లలో వచ్చిన మార్పు చూస్తే అర్ధమవుతోందన్నారు.గత 5 ఏళ్ల గుంతల, గోతులతో నరకప్రాయంగా మారిన రోడ్లకు ఒక్క ఏడాదిలో చెక్ పెట్టగలిగాం.. ఇది మా ముఖ్యమంత్రి సుపరిపాలన అని అన్నారు.వైసీపీ నేతలు కక్షపూరితంగా కేవలం రౌడీయిజం, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని,అందుకే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా బుద్ధి చెప్పారన్నారు.నీ కారు టైర్ల కింద పడి మనిషి చనిపోతే, కనీసం పరామర్శించకుండా, శవాన్ని తొక్కుకుంటూ వెళ్లిన నువ్వు.. ఒక రాజకీయనాయకుడివా జగన్ మోహన్‌రెడ్డి అని ,శవాన్ని తొక్కుకుంటూ వెళ్లిన నువ్వు ఒక నాయకుడివా ?.. మీకు అసలు మానవత్వం ఉందా ? అని ప్రశ్నించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి, కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత నీకు ఎంత మాత్రం లేదని హితువు పలికారు.గతంలో అమ్మబడి పేరుతో ఇంటిలో ఒకరికే ఇస్తే.. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి నేడు కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం పేరుతో అందిస్తున్నామన్నారు. ప్రజలకు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్ లు పంపిణీ చేయనున్నాం. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నామన్నారు.అన్నదాత సుఖీభవను వచ్చే వారంలో అమలు చేయనున్నామని,16 వేల డీఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి, నిరుద్యోగులకు అండగా నిలిచామన్నారు.వైసీపీ నేతలు గతంలో చేసిన అభివృద్ధి గురించి చర్చించేందుకు ఎక్కడికైనా రావడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు.నాడు అమరావతిని అనాథగా చేసి, పోలవరంను పక్కన పెడితే, నేడు వాటిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు.ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి, పోలవరం నీటిని రాయలసీమకు తీసుకువస్తే.. రతనాల సీమగా మారుతుందన్నారు.గతంలో రోడ్లపై బయటకు వెళ్లాలంటే, భయపడే పరిస్థితిలు ఉండేవని నేడు ఆర్ అండ్‌బీ శాఖ మంత్రిగా రూ. 1060 కోట్లతో రాష్ట్రాన్ని గుంతల రహితంగా తీర్చిదిద్దామన్నారు.నాడు పరిశ్రమలు పారిపోతే, నేడు చంద్రబాబు అనే బ్రాండ్ వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని, 11 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, దాదాపు 6 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వనున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలకు తిరిగి పూర్వవైభవం తీసుకొవస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# సుపరిపాలనకు తొలి అడుగు...కూటమి ముందడుగు

## – మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వం ముందడుగు వేసి ప్రజల ముందుకు వచ్చి సుపరిపాలనకు తొలి అడుగు వేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. గురువారం రెండోరోజు పట్టణంలోని 40వ వార్డులో టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖలీల్ అహమ్మద్ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు రెండో రోజు కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు పాల్గొన్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలతో ఇంటింటికి తిరిగి పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ప్రజలకు పునర్నిర్మాణ యుగం ప్రారంభమైంది. ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలీఇపపారు. మహిళలు, రైతులు, యువత, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. తొలి అడుగు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పాలనలో జవాబుదారితనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యం అన్నారు. పేదరికానికి ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటల బీమా, ఉచిత బోరువెళ్లు, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, పిహెచ్‌సిల్లో మెరుగైన సేవలు విద్యార్థులకు తల్లికి వందనం, పాఠశాలల ఆధునీకరణ ఉద్యోగ అవకాశాలు, స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. నంద్యాల నియోజకవర్గంలో రోడ్లు, కాలువలు, మంచినీటి వసతిలాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేశామన్నారు. రానున్న నాలుగేళ్ళల్లో భారీగా నిధులు తెచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామన్నారు. ఆగస్టు నుంచి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం, కొద్ది రోజుల్లో అన్నదాత సుఖీభవ కింద రైతులుగా అండగా నిలవడం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో 40వ వార్డు టీడీపీ నాయకులు పటాన్ జాకీర్, నవాజ్, అబ్బాస్, జాఫర్, ఇమ్రాన్, అడ్డగాళ్ళ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

# దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి

## – కర్నూలు ఆర్ఓ, కమీషనర్ యస్ రవీంద్రబాబు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు నియోజకవర్గ ఓటర్ల జాబితాను దోషరహిత జాబితాగా రూపొందించేందుకు సహకరించాలని రిటరినగ్ అధికారి, నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం కమీషనర్ ఆయన క్యాంపు కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు, తొలగింపు, సవరణలు వంటి మార్పు చేర్పులకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు తెలపవచ్చని సూచించారు. ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఓటర్ల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా తమ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల జాబితా తమకు ఇవ్వాలని పేర్కొన్నారు. సమావేశంలో తహశీల్దార్ రవికుమార్, సూపరింటెండెంట్ సుబ్బన్న, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమీషనర్ రవీంద్రబాబు

# ఎంపి బైరెడ్డి శబరికి ఘన స్వాగతం పలికిన బీజేపీ నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ పర్యటనలో భాగంగా గురువారం డోన్ పట్టణానికి విచ్చేసిన నంద్యాల జిల్లా ఎంపి బైరెడ్డి శబరితోపాటు డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకా శ్‌రెడ్డిలను బీజేపి నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా డోన్‌లో నెలకొన్న రైల్వే సమస్యల గురించి ఎంపి శబరి దృష్టికి బీజేపి నాయకులు తీసుకెళ్ళారు. అందుకు ఎంపి శబరి స్పందిస్తూ త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి, బీజేపి నాయకులు ఆర్మీ రామయ్య, ఎస్‌టి మోర్చా రాష్ట్ర సభ్యులు మెడసారి శివశంకర్, మహేశ్వరీ, ఓబీసి మోర్చా రాష్ట్ర నాయకులు కెసి.మద్దిలేటి, కే.నాగార్జున, ఆవుకు వెంకటేశ్వర్లు, యువనాయకులు రాజపుత్ కమలేష్, ఉమ్మాజీ, దేవేంద్ర, రామచంద్రనాయుడు, భరణచంద్రశేఖర్, ముదిరాజ్ లక్ష్మినారాయణ, అరబోలు వీరేష్, హెచ్‌కె.హరినాయుడు, షేక్షావలి, భాషా, బీజేపి నాయకులు పాల్గొన్నారు.



ఎంపి శబరికి మోది చిత్రపటాన్ని బహుకరిస్తున్న బీజేపి నాయకులు

# గంజాయి, మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు

## – అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఎవరైనా నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా అన్నారు. ఈగల్ టీం ఐజి ఆకె రవికృష్ణ ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ గురువారం కర్నూలు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా కర్నూలు రైల్వే స్టేషన్‌లో మీడియాతో మాట్లాడారు. కర్నూలు పోలీసులు, ఈగల్ టీం, స్పెషల్ పార్టీ బృందాలు, రైల్వే ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసులు సంయుక్తంగా గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు రైల్వే స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. కర్ణాటక రాష్ట్రం నుండి ఉత్తరాఖండ్‌కు కర్నూలు మీదుగా వెళ్లే యశ్వంతపూర్–యోగి నగరి రిషికేష్ రైలులో రైలు నెం. 06597జనరల్ బోగీ నుండి సి బోగీలను తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఎలాంటివి లభ్యం కాలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. జిల్లాకు ఒక ట్రైన్‌ను కేటాయించి తనిఖీలు చేయాలని ఆదేశాలున్నాయన్నారు. గంజాయి రవాణా నిర్మూలన కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 1972 ఏర్పాటు చేశారని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం కర్నూలు రైల్వే స్టేషన్‌లోని పార్సిల్ కార్యాలయంలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, టుటౌన్ సిఐ నాగరాజారావు, అబ్దుల్ గౌస్, గుణశేఖర్ బాబు, టుటౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



తనిఖీలు చేస్తున్న పోలీసులు

# వారంరోజులుగా పంచాయతీకి త్రాగునీరు బంద్

## – ఇబ్బందుల్లో గ్రామస్తులు – స్పందించని పంచాయతీ అధికారులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రా మంలో గత వారం రోజులు పంచాయతీ నీరు రాకపోవడంతో గ్రామంలో ఫిల్టర్ నీరు తాగడానికి కూడ ఇబ్బందిగా ఉందని గ్రామస్థులు వాపోయారు. ఈ విషయమై గత మూడు రోజుల క్రితం రచ్చుమర్రి గ్రామ జనసేన నాయకులు ఏసేపు పంచాయతీ కార్యదర్శికి ఫోన్లో నీటి విషయం ఇబ్బందిపై తెలుపగా, అందించలేదని తెలిసింది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రచ్చుమర్రి గ్రామంలో పంచాయతీ నీటి సరఫరా చేయాలని కోరుతున్నారు. గ్రామంలో పంచాయతీ నీటి సరఫరా చేస్తున్న బోర్లను వ్యవసాయ పంటలకు వాడుకుంటున్నారని గ్రామస్థులు తెలిపారు.



త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న రచ్చుమర్రి వాసులు

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**డోన్, మేజర్‌న్యూస్:** నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ కే.సంతోష్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఎన్ఏసి మరియు ఏపి ఎస్ఎస్‌డిసి సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అశకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో కర్నూలు నగరంలోని బిర్లాగేట్‌లోని ఓల్డ్ ఆర్‌అండ్‌బి షెడ్‌లో నాక్ స్కిల్ హబ్ ట్రైనింగ్ సెంటర్ నందు నిరుద్యోగ యువతియువకులకు అసిస్టెంట్ సర్వేయర్ కోర్సులో 90 రోజులపాటు ఉచిత శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 897711886, 7396318379 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.